# జీవితం ఏమిటి?

## — రాగతిరమ

రాత్రి సమయం పన్నెండు గంటలు. అతని గుండె గిలగిల లాడుతూవుంది. అతడి మనస్సు ఉప్పెనలా ఎగిరి పడుతూవుంది. అతడు అనంత రామయ్య. అతడి వయస్సు యాభై. అరవై ఏళ్ళ మనిషిలా వున్నాడతను. పదిరోజుల క్రితం నలభై ఏళ్ళ మనిషిలావుండే వాడు. అతడి గుండెనిండా ఆనందమే వుండేది. అన్ని ఆశలు, ఆశయాలు తీరి పోయిన మనిషిలా అతనెప్పుడూ అతి సంతోషంగా వుండేవాడు. పదిరోజుల క్రితమే తెలిసింది, తన ఆశలు విరిగిపోయాయని. ఆశయాలు నేలపాలైనాయని. తన సిద్ధాంతాలు వరదలో కొట్టుకుపోయాయని జీవితంలో అన్నీ కోల్పోయిన మనిషిలా మిగిలానని లేటుగా తెలుసుకున్నాడు. తెలుసుకున్నాక అతనికి నిద్ర దూరమైంది. అనంతరామయ్య లేచి కిటికీ దగ్గరకు వెళ్ళాడు. బైట అంతా చీకటి. దూరంగా సముద్రం. సముద్రంనిండా చీకటి. చీకటి కప్పుకున్న కెరటాలు గుండె పగిలేలా రోదిస్తున్నాయి. అంతవరకు స్టీమర్ కున్న లైటు చెమ్కీ బొట్టులా మెరుస్తూ మాయమయేసరికి. ఆ కెరటాల ఘోష వినలేని అనంతరామయ్య లోనికొచ్చి కూర్చున్నాడు "జీవితం ఏమిటి?" అని ఎదురుగా అద్దంలో కనిపించే తన ప్రతిబింబాన్ని ప్రశ్నించుకున్నాడు. ఏ సమాధానమూ లేదు. ముప్పై ఏళ్ళ క్రితం ఇదే ప్రశ్న వేసుకున్నాడు అప్పుడతను. 'రేపటివరకూ ఆగు' అని తన ప్రతిబింబం చెప్పినట్లుగా మురిసిపోయాడు. దానికి కారణం వుంది. ముప్పైఏళ్ళ క్రితం ఇరవైఏళ్ళ అనంతరామయ్య తెలిగా, సన్నగా అందంగా, మెతగ్గా, పిరిగ్గా, భయంగా, సందేహంగావుండేవాడు. అప్పుడతనికి డబ్బూ- మేడా వున్నాయి. తల్లీదండ్రీ ఉన్నారు. అతనికి లేనిది స్వేచ్ఛ స్వేచ్ఛ లేకపోతే ధైర్యం లేదు. ధైర్యం లేకపోతే ఆత్మవిశ్వాసం లేదు- ఆత్మవిశ్వాసము లేకపోతే అన్ని సందేహాలే. సందేహాలు వున్న మనిషి ఏమీ సాధించలేడు.

అతని తండ్రి వాసుదేవరావుకి నోరుంది గాని గుప్పెడు మనసులేదు. మాట వుందిగాని మెత్తదనం లేదు. కట్టుకున్న భార్యమీద- కనిపించే కొడుకుమీద హద్దులేని అధికారం వుంది గాని అనురాగం లేదు. తను గీచిన గీటును దాటి వెళ్ళడం సహించలేడు. అందుకే, అతని భార్య ఎప్పుడూ ఇంటిగుమ్మం దాటి ఎరగదు అందుకే ఆవిడ చాలా అమాయకంగా మిగిలిపోయింది. కొడుకు ఎలిమెంటరీ స్కూల్లో చదివినపుడే కాదు. కాలేజీలో చదివేటప్పుడు కూడా హద్దులు గీసాడు. ఆ హద్దులు దాటి అనంతరామయ్య ఎప్పుడూ వెళ్ళలేదు. వాసుదేవరావు హద్దులు కొన్ని మంచివీ వున్నాయి కొన్ని చెడ్డవీ వున్నాయి. స్నేహితులతో కలిసి సినిమాకి వెళ్ళకూడదు. పెద్దగా నవ్వకూడదు. తక్కువ స్టేటస్‌వారితో కలవకూడదు, గిరజాల జుత్తు పెంచకూడదు, హోటల్లో అస్తమానం టిఫెన్లు చెయ్యకూడదు. టీ త్రాగాదు. పాలే త్రాగాలి. అమ్మాయిల్ని కళ్ళెత్తి చూడరాదు. ఇంకా ఎన్నో.... ఎన్నో....

ధైర్యం లేని అనంతరామయ్య అప్పుడు నిశ్శబ్దంగా శూన్య ఆకాశాన్ని, ఘోషించే సముద్రాన్ని దిగులెక్కువైన తన ప్రతిబింబాన్ని జీవితం ఏమిటి? .... జీవితం ఏమిటి ....? అని ప్రశ్నించేవాడు. అయితే 'రేపటివరకు ఆగు' అని అవి చెప్తున్నట్లుగా పూరట చెందేవాడు. ఆ ఆశతోనే అతను ఎమ్మే పూర్తి చేశాడు. మంచి కంపెనీలో ఉద్యోగం సంపాదించాడు. అతని ఇష్టం లేకుండానే పెళ్ళి జరిగిపోయింది మహాలక్ష్మితో ఎదురింటి సువర్చల అంటే అతనికెంతో ఇష్టం. అని పటికలలే అని తెలిసినా ఎన్నో కలలు కన్నాడు. అతని పెళ్ళైయ్యాక ఎన్నో హితవులు చెప్తూ తండ్రి పోయాడు. తండ్రి పోతే అతనికేమీ దుఃఖం రాలేదు చాలా ఆనందమేసింది. ఇన్నాళ్ళు ఎడజీవా కారాగార శిక్ష పడిన ఖైదీలా పడివున్న తలి జీవితాన్ని వసంతం చేద్దామని ఉబలాటపడాడు. కాని అంత స్వేచ్ఛా స్వాతంత్రాలను, నవవసంత మధురిమలను భరించలేకేమో అతని తల్లి సెలవు తీసుకుంది. అప్పుడు అతను కుళ్ళి కుళ్ళి ఏడ్చాడు. తనకంటే నరకాన్ని అనుభవించిన తల్లిని తల్చుకొని పిచ్చిపట్టినవాడిలా వెక్కి వెక్కి ఏడ్చాడు.

ఇప్పుడు అనంతరామయ్యకు కావలసినంత స్వేచ్ఛవుంది, స్వాతంత్రం వుంది—అయినా ఆ స్వేచ్ఛా జీవితానికి అలవాటుపడటానికి చాలా శ్రమ పడవలసి వచ్చింది. సమాజంలో కలవడానికి అతనికి చాలా ఏళ్ళుపట్టింది. తన మనసులో దిగులును తుడవడానికి చాలా సమయం పటింది. అయినా అతని ఆశలు, అతని కోరికలు వయస్సులో వున్నప్పుడు తీరలేదు. వయస్సు మళ్ళాక అతనికి మనసు లేదు. ఏది తీరినా తీరకపోయినా, ఏది వున్నా లేకపోయినా అతనికి మంచి మనసుంది. మంచి మనసున్న మనిషి కాబట్టే తన తలిలా తన భార్య జీవితం కాకూడదని. తనలా తన కొడుకు బ్రతుకు కాకూడదని అతను భావించాడు కనుకనే భార్య మహాలక్ష్మి కోరిన కోరికలన్నీ తీర్చాడు. ఈ చీర కావాలన్నా ఆ నగ కావాలన్నా తలూపాడు. "అబ్బ బోర్ కొడుతూవుంది బొంబే తిరిగొదామండీ" అంటే చిరునవ్వుతోనే తలూపాడు.

"మా మహిళా మండలి కార్యక్రమాల్లో


అనంతరామయ్యకు కావలసినంత స్వేచ్ఛవుంది. స్వాతంత్రం వుంది— అయినా ఆ స్వేచ్ఛా జీవితానికి అలవాటుపడటానికి చాలా శ్రమ పడవలసి వచ్చింది సమాజంలో కలవడానికి అతనికి చాలా ఏళ్ళుపట్టింది తన మనసులో దిగులును తుడవడానికి చాలా సమయం పట్టింది




చాలా బిజీగా వున్నానండీ....ఈ రోజు రాత్రికి రాను" అని మహాలక్ష్మి ఫోనుచేస్తే గంగి గోవులా తలూపాడ గాని 'అదేమని' అడగలేదు. ఆవిడకు పూర్తిస్వేచ్ఛ నిచ్చాడు. ఈ స్వేచ్ఛని ఆవిడ స్వేచ్ఛగా అనుభవించకుండానే అంతుతెలియని జబ్బు ఆవిడ ఒంట్లో పాకింది. అంచేత ఆవిడ మంచంలోనే మెకం తప్పి వుంది. ఆయన మొదట్లో విచారించాడు. అయినా, సంతోషంతో బ్రతకడం నేర్చుకున్నాడు. తనలా తన కొడుకు జీవితం కాకూడదనుకున్నాడు. అందుచేత కావలసినంత స్వేచ్ఛ కుండలతో కుమ్మరించాడు. తన అయిష్టాలను లోలోన అణచుకున్నాడు. ఈ దారినే వెళ్ళు అని అతనెప్పుడూ శాసించలేదు ఏదా

రైనా నాకిష్టమే అన్నట్లు వూరుకున్నాడు అలా వూరుకోవడానికి కారణం కొడుకంటే ప్రేమ ఎక్కువయ్యే! శంకర్ సన్నగా తెల్లగా, పొడుగ్గా చిన్నప్పటి అనంతరామయ్యలాగే వుంటాడు. కాని అనంతరామయ్యలా పిరికిగా, భయంగా వుండడు. గెంతుతూ, నవ్వుతూ, తుళ్ళుతూ వుంటాడు. శంకరానికి ఎన్నో ఇష్టాలున్నాయి. స్నేహితులతో హోటల్‌కెళ్ళి టిఫెన్ చెయ్యడం. సిగరెట్ తాగడం. అమ్మాయిలతో బాతాఖానీ కొట్టడం. ఇలాంటి ఇష్టాలే అతనికి ఇంకా ఎన్నో వున్నాయి. కాని తన ఫ్రెండ్స్ చెప్పే మాటలే అతనికెప్పటికీ అంతుపట్టని విషయాలు.

"నేను సిగరెట్ తాగడం మా ఫాదర్ కంట పడిందిరా అంతే—కొండలా ఎగిరాడు... కోటా తగ్గించేసాడు గురూ మొన్నటినుండి—" మనోహర్ విచారంగా అన్నాడు.

"నేనూ పట్టానోయ్.... నేను చెడిపోతున్నానని బెంగెట్టేసుకున్నాడు మా నాన్న...." నవ్వుతున్నాడు నరసింహం.

శంకరానికి చాలా ఆశ్చర్యమేసింది. తను సిగరెట్ తాగుతున్నప్పుడు తండ్రి చూసినా ఏమీ అనడేం? అని ఎంతో ఆశ్చర్యపోయాడు. మరి తక్కినవాళ్ళ తండ్రులు వూరుకోరెందుకు అని కూడా ఆశ్చర్యపోయాడు.

"రామకృష్ణా బీచ్‌లో రాధతో మాటాడుతుంటే మా ఫాదర్ చూసి చివాటేసాడోయ్" శివరావు చెప్పాడు పార్కులో కూర్చొని మాలతితో మాట్లాడుతుంటే తండ్రి తనని చూసాడు అయినా, ఏమీ అనలేదే!

"మా ఫాదర్ చూసినా ఏమీ అనరు శంకర్" అన్నాడు.

"నువ్వు చాలా అదృష్టవంతుడివి శంకర్, మీ ఫాదర్ ఏమీ పట్టించుకోరు"... శివరావు నవ్వాడు.

శంకరానికి శివరావు నవ్వు నచ్చలేదు. అతని మనసెందుకో దిగులుతో బరువెక్కింది.

ఆ రోజు సాయంత్రం ఆరుగంటలైంది. విశాఖపట్నం విద్యుద్దీపాలను అలంకరించుకుంటూ వుంది. అందంగా వున్న ఆ సాయంత్రం 'ఆశాబార్' చాలా హడావిడిగా వుంది. అక్కడ అందంవున్న మనుష్యులు-అందం లేని మనుష్యులే కాక పెద్దమనుషులు-చిన్న మనుష్యులు కూడా కులాసాగా సిప్ చేస్తున్నారు అక్కడ కూర్చొని తాగుతున్న వాళ్ళల్లో మండే గుండెలు వున్నాయి. మండలేని మనసులూ వున్నాయి. విషాదంలో నిండిన బ్రతుకులూ వున్నాయి. హేపీలో తేలుతున్న జీవితాలూ వున్నాయి. ఇక్కడ జనమంతా సమానం అన్నట్లుగా వాళ్ళంతా తాగుతున్నారు



**ఎలావుంది?**

మంత్రిగారు ఓ ఫుట్‌బాల్ మాచ్ చూడటానికొచ్చారు.

మాచ్ అయిపోయింది.

"ఎలావుంది సార్ మాచ్?" అడిగాడు సెక్రెటీ

"అంతా బాగేవుందిగాని ఓ బాల్ కోసం ఇరవైమంది తన్నుకోడం ఏం బాలేదోయ్...." అన్నారు మంత్రిగారు.

—కె. మహేష్‌కుమార్ (రాజమండ్రి)

శంకర్, శివరావు, మనోహర్, నరసింహం కూడా తాగుతున్నారు. అప్పుడప్పుడు తాగటంలో తప్పులేదని తాగుతున్నారు.

"మీ నాన్న కనిపిస్తే, ఈ వేషంలో నిన్ను చూస్తే".... శివరావు మనోహర్‌ని అడిగాడు.

"ఆత్మహత్యే శరణ్యం...." మనోహర్ తాగుతూ తాపీగా సమాధానం ఇచ్చాడు.

"మా ఫాదర్ కనిపిస్తే మళ్ళీ మీతో కలవనివ్వడు—" నరసింహం చెప్పాడు.

"నన్ను చూస్తే మా ఫాదర్ గుండె పగిలిపోవడంఖాయం" అన్నాడు శివరావు నవ్వుతూ.

"శంకర్ అదృష్టవంతుడు. ఎలా తిరిగినా వాళ్ళ ఫాదర్ ఏమీ పట్టించుకోడు.... అంతా ఫ్రీ వెరీ హేపీ .." మనోహర్ అన్నాడు.

అందరూ 'కరెక్ట్' అన్నారు.

శంకరానికి ముందు వున్న దిగులు పెరుగుతున్నట్లుగా అనిపించింది. నలుగురూ లేచారు. అప్పుడు చూసాడు శంకర్ కొంచెం దూరంలో టేబిల్ ముందు కూర్చునివున్నారు తండ్రి ఇంకెవరో.

తండ్రి చూసాడు—కొడుకూ చూసాడు—శంకర్ బైటికి నడిచాడు. నరసింహం, శివరావు, మనోహర్ తండ్రుల్లాగా తన తండ్రి ప్రవర్తిస్తే బాగుండునని శంకర్ కోరుకుంటున్నాడు. తండ్రి ఆరోజేమన్నా అంటాడేమోనని ఎదురు చూసాడు. తండ్రి ఏమీ అనలే(దు). రోజులు గడుస్తున్నాయి. తండ్రి ఏమీ అనలేదు.


## సైన్సును సవాలుచేసే యదార్థ సంచలన గాధ

నల్గొండజిల్లా మిర్యాలగూడాలో
పద్మావతి పునర్జన్మ కథ

ఆయా ప్రదేశాల్లో పర్యటించిన
వి. మధు, శిరువోలు రాధాకృష్ణల పరిశోధన—
ఫొటోలతోసహా వచ్చేవారం మె
ప్రారంభం

ఈ యదార్థ సంఘటనలపై పాఠకుల అభిప్రాయాలు
తెలియపరచాలని విజ్ఞప్తి

—ఎడిటర్



బాధ

"సీతాపతి వాళ్ళా విడిని కొట్టాక చాలా బాధపడ్డాడోయ్ ..పాపం ..." అన్నాడు సుబ్బారావు. సూర్యారావుతో.

"ఏం? పశ్చాత్తాపపడ్డాడా?"

"కాదు. చెయి విరిగి హాస్పిటల్‌లో అడ్మిటయ్యాడు" అన్నాడు సుబ్బారావు

—ఎస్. శ్రీరామకృష్ణ (రాజమండ్రి)

ఒకసారి మరో స్నేహితుడు కొండలరావు వచ్చాడు "నీ ప్రేమకథ ఏమైంది?" శంకర్ అడిగాడు.

'సరోజని చేసుకుంటానంటే తలపట్టు కూర్చున్నాడు మా నాన్న. మాఅమ్మ నియ్యో-గొయ్యో చూసుకుంటానంది. మా నాన్న కులం తక్కువ దాన్ని చేసుకుంటే ఇంటోకి రానివ్వనన్నాడు. ఇంతెత్తున ఎగిరాడు.... తిటాడు-అన్నం తినకుండ సత్యాగ్రహంకూడా చేసార్లే మదరూ....ఫాదరూ.... సర్లే, వాళ్ళను బాధ పెట్టి మనం బావుకునేదేమిటి చెప్పు? ఏమంటావ్...? ఆ అమ్మాయిని మర్చిపోతానని ప్రామిస్‌కూడా చేసేసాను. గొప్పమంచి పనిచేసినవాడిలా చెపుతున్నాడు. శంకర్ ఆలోచిస్తున్నాడు ...అతనే అలా అంటే తండ్రి ఏమంటాడు అవునంటాడా? కాదంటాడా? నీ ఇష్టం అంటాడా ...?' మెల్లగా గదిలోకి నడిచాడు శంకర్.

"నాన్నగారూ నేను ప్రేమించాను కుండ" పగలకొటినట్లు చెపుతున్న కొడుకుని చిరునవ్వుతోనె చూసాడు అనంతరామయ్య.

"ఎవరు బాబూ....?" సౌమ్యంగా అడిగాడు.

"మన వంటమనిషి కూతురు సావిత్రి"

నవ్వాడు అనంతరామయ్య. ఒక్క క్షణం ఆలోచించాడు భుజంతట్టాడు

"వెరీగుడ్, వాళ్ళూ మనుష్యులే నీ ఇష్టమే-నా యిష్టం ..." సంతోషంతో చెప్పాడు.

శంకరానికి గుండె గిలగిల కొట్టుకుంది తన బిడ్డ సౌఖ్యం కోరే ఏ తండ్రియినా వెంటనే ఒప్పుకుంటాడా? కసి, ద్వేషం గుండెల్లో నిండింది.

"అసలు మీరు నా తండేనా....? కొడుకుని ప్రేమించే ఏ తండ్రయినా ఇంత విచ్చలవిడిగా-ఇంత స్వేచ్ఛగా వదిలిపెట్టడు. ఐ హేట్ యూ.... ఏనాడో పాపం చేసుకో బట్టె నీలాంటి తండ్రిని పొందాను...." పిచ్చి పట్టిన మదపుటేనుగులా శంకర్ బైటికి నడిచాడు. బాణం దెబ్బతిన్న పక్షిలా గిలగిల కొట్టుకున్నాడు అనంతరామయ్య.

పదిరోజులనుండి భరిస్తున్న బాధ పెరుగుతూ వస్తుంది. తన తండ్రి స్వేచ్ఛ ఇవ్వలేదని తన తండ్రిని ద్వేషించాడు. తన కొడుకు తనను ద్వేషించకూడదని కావలసినంత స్వేచ్ఛ ఇచ్చాడు. అనంతరామయ్య కళ్ళల్లో కన్నీరు. 'భగవంతుడా జీవితం ఏమిటి? నాకు అర్థంకావడంలేదు. నాకు దారి చూపించు అని వెక్కివెక్కి ఏడ్చాడు ఇక. నేనీ బాధను భరించలేను అని నిశ్చయించుకున్న అనంత రామయ్య-గుప్పెడు నిద్ర మాత్రలు తీసి మింగిన అనంతరామయ్య ప్రశాంతిగా కళ్ళు మూసుకున్నాడు. ✱





గోల్డన్ జర్దా
స్వచ్ఛమైన, మంచి సువాసన గల పొగాకుతో ఆరోగ్యప్రదంగా
మిశ్రమంచేసి తయారుచేయబడినది
నిర్మాత: శ్రీ బాలాజి ప్రొడక్ట్స్
[illegible] సికింద్రాబాదు-3 ఫోను ఆఫీసు: 76400 ఫాక్టరీ: 74975





నూతన యవ్వనం పొందండి.
జీవితసుఖములేనివారు.నరములబలహీనతధాతు బలహీనతలనుతొలగించుకొనిసర్వవిధములశక్తిని. వృద్ధిచేసికొనియవ్వనసంతోషములతోఆనందము. నుభవించవచ్చును.ఇతరచికిత్సలవలనప్రయోజనము పొందకవిసుగుచెందినవారుసర్వవిధములసం పూర్ణసుఖముపొందుచున్నారు.దీర్ఘరోగములకుచర్మవ్యాధుల. కుసెక్స్‌బలహీనతలకుజయప్రదంగాచికిత్సచేయుటలోప్రసిద్ధి. పొందినసెక్స్‌స్పెషలిస్ట్.
కవిరాజ్ డా॥ డి.హనుమంతరావు, L.I.M.S
మహంకాళీవీధి, సికింద్రాబాదు.
సంప్రదించువేళలు:ఉదయం8నుండి12వరకు.మరియుపగలు3నుండి రాత్రి7వరకుఆదివారంఉదయం8నుండి12వరకు.
సలహాఫీజు:రూ.10లు.మందులచార్జీలుప్రత్యేకం.
ప్రతినెల 4,5 తేదీల్లో విశాఖపట్టణం హోటల్ ఊటీ.
డాబాగార్డెన్స్‌లో క్యాంపు కలదు.
BP RAJU